## క్లుప్తంగా

### శతశాతం ఈ-క్రాప్



కొవ్వాడ అగ్రహారంలో ఈకేవైసీని పరిశీలిస్తున్న ఏఓ నీలిమ, తదితరులు

**పూసపాటిరేగ:** మండల పరిధిలో శతశాతం ఈ-క్రాప్ నమోదు పూర్తయిందని ఏఓ కె.నీలిమ తెలిపారు. మండలంలోని కొవ్వాడ అగ్రహారంలో రైతుల ఈకేవైసీ నమోదును శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో 4603 ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా..మిగిలిన విస్తీర్ణంలో అపరాలు, నువ్వులు, రాగులు, మొక్కజొన్న, వేరుశనగ సాగులో ఉన్నట్లు చెప్పారు. ప్రతీ రైతు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### దివ్యాంగ చిన్నారులకు భోజనాల ఏర్పాటు

**పూసపాటిరేగ:** మండలంలోని కోనాడ జంక్షన్‌లో ఉన్న క్యాంపస్ ఛాలెంజ్‌లో మంత్రి సోదరుడు బొత్స లక్ష్మణరావు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్యాంపస్ ఛాలెంజ్‌లో దివ్యాంగ విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పెర్ల సర్పంచ్ శంకాబత్తుల సత్తిబాబు, క్యాంపస్ చాలెంజ్ డైరెక్టర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

### ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**నెల్లిమర్ల రూరల్:** మండలంలోని ఒమ్మి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై ఆ విభాగం వలంటీర్లు రైతులకు శనివారం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రామలక్ష్మి, లక్ష్మి ఆధ్వర్యంలో రైతులకు కూరగాయల పంటల్లో చీడపీడల నివారణకు కషాయాలను ఏ విధంగా తయారు చేయాలో వివరించారు. రైతులంతా ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అనుసరించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### సేవాగుణాన్ని అలవర్చుకోవాలి



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

**విజయనగరం ఫూల్‌బాగ్:** విద్యార్థులు చదువుతో పాటు సేవాగుణాన్ని పెంపొందించుకోవాలని డీఎస్పీలు ఆర్.గోవిందరావు, వి.విశ్వనాథ్ అన్నారు. జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రక్తదానం చేయడం ద్వారా అత్యవసరంగా రక్తం అవసరమై ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడవచ్చన్నారు. ఈ శిబిరంలో 83 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రోటరీక్లబ్, రెడ్‌క్రాస్, విజయ బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది శిబిరంలో సేవలందించారు. కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

### రక్తదానం.. ప్రాణదానం

**విజయనగరం ఫూల్‌బాగ్:** రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చని జేఎన్‌టీయూ గురజాడ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.వెంకటసుబ్బయ్య అన్నారు. స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం-గురజాడలో శనివారం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మెగారక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తదానం చేయడం వల్ల కొన్ని అనారోగ్యాల నుంచి కూడా తప్పించుకోవచ్చని, రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.జయసుమ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆర్.గురునాథ్, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ జి.అప్పలనాయుడు, ఎం.చిన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఇదేంది సారూ..!



మీడియా బ్లాక్‌లో జిల్లా అధికారులు

**విజయనగరం అర్బన్:** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిత్యం సమీక్షలు, సమావేశాలు జరుగుతాయి. వాటి సారాంశాన్ని ప్రజలకు తెలియజేయాలన్న ఉద్దేశంతో మీడియా ప్రతినిధులకు సమాచార శాఖ సమాచారం అందిస్తుంది. అయితే, అక్కడ మీడియా సిబ్బందికి కేటాయించిన కుర్చీలలో అధికారులు తరచూ ఆశీనులవుతున్నారు. అధికారులకు వేసిన కుర్చీలు ఖాళీగా ఉంటున్నాయి. ఈ విషయాన్ని సమాచారశాఖ సిబ్బంది జిల్లా అధికారులకు చెప్పలేక.. మీడియా ప్రతినిధులకు కుర్చీలు మళ్లీ వేయలేక సతమతమవుతున్నారు. పైడితల్లి పండగ ఉత్సవాలపై శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలోనూ ఈ ఘటన పునరావృతం కావడంతో మీడియా ప్రతినిధులు అసహనం వ్యక్తంచేశారు.

# ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

- విద్య, వైద్యానికి సీఎం జగన్ పెద్దపీట
- ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- విజయనగరం కార్పొరేషన్ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభం



విజయనగరం: మాట్లాడుతున్న ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

**విజయనగరం:** ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ప్రభుత్వ పాలనలో విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత నిస్తూ పేద, మధ్య తరగతి ప్రజల ఉన్నతికి కృషి చేస్తున్నారన్నారు. నగరంలోని గాజులరేగ ప్రాంతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. 27,29,57,58,59 సచివాలయాల పరిధిలో ప్రజలకు ఈ వైద్య శిబిరంలో సేవలందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ.. నగరంలో ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధి రుజువు చేస్తుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇప్పటికే ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. 15వ తేదీ వరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలు అందజేయనున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలు ప్రభుత్వం వద్ద నమోదు కావడం వల్ల భవిష్యత్తులో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు, ఆస్పత్రులను ఆధునీకీకరిస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు



విజయనగరం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

కావడం జిల్లా ప్రజల అదృష్టమని అన్నారు. రానున్న రోజుల్లో విశాఖపట్నం కేజీహెచ్ అంతటి ప్రభావాన్ని సంతరించుకోంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలందరూ మరోసారి ఆశీస్సులు అందించాలని కోరారు. మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన ప్రాథమిక అంశాలన్నింటిని నెరవేర్చుతూ నూతన పాలనా విధానానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, జోనల్ ఇన్‌ఛార్జి డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, డివిజన్ కార్పొరేటర్లు కంటుభుక్త తవిటిరాజు, నడిపిల్లి ఆదినారాయణ, పట్నా ఆదిలక్ష్మి, పిల్లా రాధాభవాని, దాసరి సత్యవతి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**జగనన్న ఆరోగ్య సురక్ష బృహత్తర కార్యక్రమం**

**విజయనగరం రూరల్:** నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష' ఒక బృహత్తర కార్యక్రమమని ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మండలంలోని జొన్నవలస గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులు కారణంగా సరైన వైద్యం చేయించుకోలేక, ఇంటి వద్దే మగ్గిపోతున్న పేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యులు నేరుగా రోగుల ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేస్తారన్నారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమష్టిగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, జెడ్పీటీసీ సభ్యులు కెల్ల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కర్రోతు నారాయణ, జొన్నవలస పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కంది రమాదేవి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మజ్జి అప్పారావు, ఎంపీడీఓ గంటా వెంకటరావు, రాకోడు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.జగదీష్, ఈఓపీఆర్డీ డి.తిరుపతినాయుడు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల శాఖ అధికారులు, వైద్యాధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

**నెల్లిమర్ల రూరల్:** మండలంలోని మొయిద విజయరామపురం వైస్ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత మీసాల సోమినాయుడు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు శనివారం పరామర్శించారు. సోమినాయుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు. పార్టీ తరఫున కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఎంపీటీసీ సభ్యుడు పెనుమత్స సంతోష్‌బాబు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు,



నెల్లిమర్ల రూరల్: సోమినాయుడు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ

మండల పార్టీ అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీను, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం తదితరులు ఉన్నారు.

## ఎంవీజీఆర్‌లో 'స్వచ్ఛతాహీ సేవా'



చిన్నారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎన్ఎస్ఎస్ సభ్యులు

**డెంకాడ:** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ఎంవీజీఆర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ చింతలవలస గ్రామంలో ఎంపీపీ పాఠశాలలో శనివారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పీఓ ఎస్.షణ్ముఖరావు పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఉపాధ్యాయులు మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు శానిటైజర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఫ్‌వైఎఫ్‌పి కన్వీనర్ కె.ఎస్.ఎన్.రాజు, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తం

**విజయనగరం క్రైమ్:** సైబర్ మోసగాళ్ల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ ఆర్.గోవిందరావు సూచించారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న ప్రైవేట్ కళాశాలలో శనివారం విద్యార్థులతో ముచ్చటించారు. సోషల్ మీడియా ఉచ్చులో చిక్కుకోవద్దని సూచించారు. దాని ప్రభావానికి లోనైతే భవిష్యత్తు అంధకారమేనని హెచ్చరించారు. హద్దుల్లేని స్నేహాలు విద్యార్థినుల జీవితాలను నాశనం చేస్తున్నాయన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగామ్ ద్వారా పరిచయమయ్యే వ్యక్తుల పట్ల



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎస్పీ ఆర్.గోవిందరావు

అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత ఫోటోలను అప్‌లోడ్ చేయొద్దని హితవుపలికారు. సైబర్ మోసాలకు గురైతే 1930కి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్ఐ వి.అశోక్‌కుమార్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## 11 నుంచి 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి?'



పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్న కోలగట్ల వీరభద్రస్వామి

- ప్రతీ ఇంటికీ వెళ్లండి.. ప్రభుత్వ పాలనను వివరించండి
- వచ్చే ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌సీపీకే ఉంది
- ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి

**విజయనగరం:** అక్టోబర్ 11 నుంచి 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి?' అనే నినాదంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటా క్యాంపెయిన్ చేపడుతున్నట్లు ఏపీ శాసనసభ ఉపసభాపతి, విజయనగరం శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. నగరంలోని రింగురోడ్డు వద్ద గల సుజాత కన్వెన్షన్‌లో శనివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ విజయనగరం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 'ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి' అంశంపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. 11వ తేదీ నుంచి ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పాలనను వివరిస్తూ, వారి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వానికి.. జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించాలని సూచించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులను సమన్వయం చేసుకుని వెళ్లాలన్నారు. ఆ సచివాలయం పరిధిలో ఒక రాత్రి నిద్ర చేయాలన్నారు. మనం చేస్తున్న పనిని క్షేత్ర స్థాయి వరకూ తీసుకు వెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఎన్నికలున్నా, లేకున్నా.. పదవితో సంబంధం లేకుండా నిరంతరం ప్రజల మధ్యనే ఉంటామన్న భరోసాను ప్రజలకు ఇవ్వాలని చెప్పారు. మళ్లీ ఈ రాష్ట్రానికి జగన్ నాయకత్వం ఎందుకు అవసరమో వివరించాలని సూచించారు.

**చంద్రబాబుపై కుట్రలు చేసే అవసరం లేదు..**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును ఏపీ సీఐడీ అరెస్ట్ చేసిందని, అందులో జగన్ ప్రభుత్వం చేసిన కుట్ర ఏదీ లేదని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల స్పష్టం చేశారు. అమరావతి భూ కుంభకోణం వంటి కేసులు ఇంకా చాలా ఆయనపై ఉన్నాయన్నారు. చంద్రబాబు తప్పు చేయకుంటే న్యాయ స్థానాల్లో నిరూపించుకోవాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నగర మేయర్ వేంపడాపు విజయలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరావు, పార్టీ జోనల్ ఇన్‌ఛార్జి డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, నగర యువజన విభాగం అధ్యక్షుడు అల్లు చాణక్య, ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ ఎస్.వి.వి రాజేష్, పార్టీ జోనల్ ఇన్‌ఛార్జిలు, కార్పొరేటర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పిల్లలకు మంచి పోషకాహారం అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అప్పారావు

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ అప్పారావు

**విజయనగరం ఫోర్ట్:** అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలలకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. పోషణ్ అభియాన్, పోషణ మాసోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం ఆర్‌అండ్‌బీ జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కె.ఎల్.పురంలోని కమ్యూనిటీ హాల్లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేయించాలని సూచించారు. బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వృకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ సాధికారిత అధికారి బి.శాంతకుమారి, బాలల సంక్షేమ కమిటీ ఛైర్మన్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తాం: ఆర్డీఓ



బైరెడ్డిపాలెంలోని రైతుల భూముల్లో మొక్కలను తొలగిస్తున్న దృశ్యం

**భోగాపురం:** అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణంలో భాగంగా రెడ్డికంచేరు నుంచి బైరెడ్డిపాలెం, గూడెపువలస మీదుగా అమాటాం రావివలస వరకు నిర్మిస్తున్న అప్రోచ్ రోడ్డు నిర్మాణంలో గృహాలు కోల్పోతున్న రైతులకు జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని ఆర్డీఓ సూర్యకళ అన్నారు. బైరెడ్డిపాలెం గ్రామంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో జీఎంఆర్ సంస్థ సిబ్బంది విమానాశ్రయ అప్రోచ్ రోడ్డుకు సంబంధించి శనివారం భూమి చదును పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఇళ్లు కోల్పోతున్న కొంతమంది రైతులు తమకు ఇళ్ల పట్టాలతో పాటు నష్ట పరిహారం చెల్లించిన తరువాతే భూమి చదును పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ పనులను అడ్డుకున్నారు. దీనిపై ఆర్డీఓ స్పందిస్తూ గృహాలు కోల్పోతున్న రైతులకు జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలు మంజూరు చేయాడంతో పాటు భూములు కోల్పోయిన వారికి వెంటనే నష్ట పరిహారం అందించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. కార్యక్రమంలో హెచ్‌డీటీ శ్రీనివాసరావు, మండల సర్వేయర్ మధుకేశవరావు, సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ మహేష్, విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, జీఎంఆర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే వైద్య సేవలు

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు
- జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం ప్రారంభం



డెంకాడ: పినతాడివాడలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే అప్పలనాయుడు

**నెల్లిమర్ల రూరల్:** కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని పేదలకు చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని మొయిద ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. శిబిరానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య సురక్షలో అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం జగనన్న నాయకత్వంలో వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చామన్నారు. గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, పట్టణ ప్రాంతాల్లో అర్బన్ హెల్త్ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు వైద్యసేవలను చేరువ చేశామన్నారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. అనంతరం కంటి సమస్యతో బాధపడుతున్న పలువురికి కళ్లద్దాలు, రోగులకు మందులు అందజేశారు. ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు పెనుమత్స సంతోష్, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, టూరిజం బోర్డు డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైద్యారోగ్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

**చరిత్రలో ఓ సువర్ణాధ్యాయం**

**పూసపాటిరేగ:** ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశ చరిత్రలోనే ఓ సువర్ణ అధ్యాయమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. కనిమెల్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విశాఖకు త్వరలోనే పరిపాలన రాజధాని వస్తుందన్నారు. స్కిల్‌స్కాంలో రూ.371 కోట్లు అవినీతి చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోసం రహదారులపై టీడీపీ నాయకులు ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తప్పుచేసిన ఎంతటి వారైన శిక్ష అనుభవించక తప్పదన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గం పరిశీలకుడు అందవరపు సూరిబాబు, ఎంపీపీ మహంతి కల్యాణి, జెడ్పీటీసీ మహంతి సీతాలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు పి.అప్పలనాయుడు, ఎంపీడీఓ ఎం.రాధిక, తహసీల్దార్ ఇ.భాస్కరరావు, వైస్ ఎంపీపీలు అల్లాడ రమేష్, ఎన్.సత్యనారాయణరాజు, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు మహంతి జనార్దనరావు, దాడిశెట్టి త్రినాథరావు, పుప్పాల లక్ష్మీనారాయణ, నడిపేన రమణ, దేశెట్టి గణేష్, బొడ్డు ఎల్లాజీ, టి.సీతారాం, డి.గోవింద, వైద్యాధికారులు రాజేష్‌వర్మ, త్రినాథ, తదితరులు పాల్గొన్నారు.



నెల్లిమర్ల రూరల్: వృద్ధుడికి కళ్లద్దాలు పెడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ

**ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం**

**డెంకాడ:** ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని పినతాడివాడ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీపీ, రక్తపరీక్షలు చేయించుకున్నారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు అన్ని విధాలుగా మేలు చేయలన్న సంకల్పంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో జగనన్న ఆరోగ్య సురక్ష నియోజకవర్గ నోడల్ అధికారి, డీఐఓ డాక్టర్ అచ్యుతాకుమారి, ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్ముNaయుడు, సర్పంచ్ లెంక లక్ష్మణరావు, ఎంపీటీసీ విజినిగిరి అచ్చుంనాయుడు, ఎంపీడీఓ స్వరూపారాణి, తహసీల్దార్ ఆదిలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ సారిక గౌరి, వైద్య, సచివాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**భోగాపురం:** ప్రజారోగ్య రక్షణను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. బైరెడ్డిపాలెం సచివాలయ పరిధిలో వైద్యులు నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ప్రజలకు ఏఏ రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఏవిధమైన మందులను పంపిణీ చేస్తున్నారు అనే విషయాలను పోలిపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి తిరుపతిస్వామిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల నియోజకవర్గం పరిశీలకులు అందవరపు సూరిబాబు, ఎంపీపీ ఉప్పాడ అనూషరెడ్డి, మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ దంతులూరి రావాడ బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బైరెడ్డి ప్రభాకర రెడ్డి, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, సర్పంచ్ బైరెడ్డి రాజు, కొల్లు రామ్మూర్తి, దల్లి శ్రీనివసరావు, ఎంపీడీఓ నీలం అప్పలనాయుడు, సీడీపీఓ ఎస్తేరు రాణి, సూపర్‌వైజర్లు నాగమణి, శాంతిలత, ఎల్ఎంహెచ్ఓలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకుందాం..

**విజయనగరం ఫూల్‌బాగ్:** విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో అక్టోబరు 5న విశాఖపట్నం కూర్మన్నపాలెం స్టీల్‌ప్లాంట్ మెయిన్‌గేట్ వద్ద జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా నాయకులు ఎ.జగన్మోహనరావు పిలుపునిచ్చారు. తోటపాలెం ప్రాంతంలో శనివారం స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ యాత్ర నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ముచ్చువాని చెరువుగట్టు వద్ద గోడపత్రికను ఆవిష్కరించా రు. కార్యక్రమంలో పార్టీనాయకులు వి.లక్ష్మీ, హరీష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీలో 'స్వచ్ఛతాహీ సేవ'



ఆర్‌ఓబీపై వ్యర్థాలు తొలగిస్తున్న అధికారులు, నాయకులు

**నెల్లిమర్ల:** నగర పంచాయతీ పరిధిలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ఆదిత్య పాఠశాల విద్యార్థులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం శ్రీరామ్‌నగర్‌కాలనీ మెయిన్‌రోడ్డు, ఆర్‌ఓబీపై కమిషనర్ పి.బాలాజీప్రసాద్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. అలాగే పలు వార్డుల్లో పర్యటించి పారిశుధ్య కార్మికులకు స్వచ్ఛతాహీ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో చెత్తచెదారాలు పారేయకుండా ఇంటివద్దనే తడిచెత్త, పొడిచెత్తలను వేరుచేసి పారిశుధ్య వాహనాలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ పి.నారాయణరావు, వైఎస్ చైర్మన్ కారుకొండ కృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు బూర సత్తిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి.ఉమాభాస్కర్, శానిటరీ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.